పల్లా రాజేశ్వరరెడ్డిని పరామర్శించిన కమల్‌రాజు

పల్లా రాజేశ్వరరెడ్డిని పరామర్శిస్తున్న కమల్‌రాజు

మధిర, జూన్ 15: యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ఆదివారం పరామర్శించారు. త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో యథావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : ఏలూరి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న ఏలూరి శ్రీనివాసరావు

ఖమ్మం, జూన్ 15 : ప్రతి మనిషి జీవితంలో యోగ ఓ భాగంగా ఉండాలని, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని రాష్ట్ర జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో యోగాపై అవగాహన కార్యక్రమం జరిగింది. సిద్ధార్థ యోగ విద్యాలయం(టీఎన్జీవోస్ యోగా శాఖ) ఆధ్వర్యంలో మాస్టర్ కోదండరావు శిక్షణ కల్పించారు. ముఖ్యఅతిథులుగా ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు యర్రా రమేష్ పాల్గొన్నారు. ఏలూరి మాట్లాడుతూ యోగ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్యోగ సంఘాల కుటుంబాల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో సిద్ధార్థ యోగ విద్యాలయం నిర్వాహకుడు తన్నీరు వెంకన్న, విజయలక్ష్మి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఉద్యోగులకు ప్లాట్ల కోసం కృషి

ఖమ్మం, జూన్ 15 : ఖమ్మంలోని పొన్నెకల్ రెవెన్యూలో ఉన్న రాజీవ్ స్వగృహ ప్లాట్లను గెజిటెడ్ ఉద్యోగాలకు ఇచ్చేవిధంగా కృషి చేస్తానని టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు, ఎంప్లాయ్ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అసోసియేషన్ హౌస్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మం సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు కట్టా కిషోర్, కార్యదర్శి డాక్టర్ పి.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏలూరి మాట్లాడుతూ గతంలో టీఎన్జీవో సభ్యులకు ఇండ్ల స్థలాలు ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేల్రాజ్, కొండపల్లి శేషుప్రసాద్, మహేష్‌బాబు, రమేష్, సంజయ్, సుధారాణి, టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు, ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి బుల్లెట్ శ్రీనివాస్, రమేష్ బాబు, వెంకటేశ్వర్లు, రవీంద్రప్రసాద్ పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని దేవతలకు పూజలు

జల బిందెలతో మహిళలు

కారేపల్లి, జూన్ 15: సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని కోరుకుంటూ మండలంలని రొట్టమాకురేవు గ్రామానికి చెందిన పలువురు మహిళలు గ్రామ దేవతలకు ఆదివారం పూజలు నిర్వహించారు. గ్రామంలో జలబిందెలతో ఊరేగింపుగా తరలివచ్చి బొడ్రాయి (నాభిశిల)కు జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలోనే శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి జలాభిషేకం చేసిన తర్వాత పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చుంచులక్ష్మి,చీమల కౌసల్య,చింత వెంకటమ్మ, ఇరుప గురువమ్మ కుంజ రాధమ్మ ,ఉడుగు కళావతి, పోదెం చంద్రిక, చింత రాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకున్నయిటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మారేపల్లి బ్రాంచ్ హైదరాబాద్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రాయల క్రాంతి** W/o: **తుమ్మపల్లి నగేష్, వయస్సు:** 25సం॥లు, **నివాసం:**ఇం.నెం.8-3-167/D/141, కళ్యాణ్‌నగర్, ఫేజ్ -1, సంజీవరెడ్డినగర్, హైదరాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలం, ఖమ్మం కార్పోరేషన్ ఏరియాలో ఏ వార్డునకు చెందనటువంటి వెలుగుమట్ల రెవిన్యూ గ్రామ సర్వే నెంబరు 145ఆ మయు 146ఈ మింజామలే, ప్లాటు నెంబరు : 38, విస్తీర్ణము : 264-00 చ॥గ॥ ప్లాటునెం. 39, విస్తీర్ణము : 264-00 చ॥గ॥ ఏకఖండముగా రెండుల ప్లాట్ల మొత్తం విస్తీర్ణము :528-00చ॥గ॥=441-46 చ॥మీ॥, **డాక్యుమెంట్ : 4881/2013,**గల ఖాళీ స్థలం విక్రయాస్తినకు హద్దులు : **తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర :** ప్లాటు నెంబర్లు 30 మరియు 31, **ఉత్తరము :** 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణము :** ప్లాటు నెంబరు 37.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ముగిసిన వేసవి కరాటే శిక్షణ తరగతులు

వైరాటౌన్, జూన్ 15: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణా తరతులు ఆదివారంతో ముగిశాయి. పిల్లలు 45 రోజులు నేర్చుకున్న కరాటేను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కట్ల రంగారావు, బొర్రా రాజా, ముళ్ళపాటి సీతారాములు, వైరా ఎస్సై టి.రామారావు చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కరాటే వలన ఎంతో ఉపయోగం ఉందని, ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని కొనియాడారు. అనంతరం రఘు మాస్టర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సైదులు, సురేష్, దినేష్, కిరణ్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకున్నయిటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రాపర్తి శరత్‌కుమార్** S/o: **రాపర్తి హనుమంతరావు, వయస్సు:**32సం॥లు,**నివాసం:**ఇం.నెం.11-10-825/K, రాపర్తినగర్-2, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఎటం నెంబరు : 3: ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో గల బురహాన్‌పురం సర్వే నెం. 20,21,22, 73 మరియు 74 మింజామలే ప్లాటు నెం.3లో RCC Roof లో నిర్మాణము గావించిన ఇల్లు ఇంటినెంబరు 11-10-780/5 సంబంధిత స్థల విస్తీర్ణము :371-66 చ॥గ॥=310-74 చ॥మీ॥ RCC Roof నిర్మాణ వైశాల్యం : 216-56 చ॥అ॥ **డాక్యుమెంట్ : 1262/2015,** మరియు అందు గల కరెంట్ ఫిట్టింగ్స్ మరియు ఫిక్చర్స్ యుక్తముగా గల స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు:**ప్లాటు నెం. 4, **పడమర :**ప్లాటు నెం. 2, **ఉత్తరము:** మనలో నెంబరు 2ఏ పార్టీ వారి వాటాకు రాబడిన ప్లాటు నెంబరు 3/A, **దక్షిణము:** 100-00 వెడల్పు గల బై పాస్ రోడ్డు.

పైద్యూలు ఆస్తి: ఎటం నెంబరు : 4: ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం నగర పాలకసంస్థ పరిధిలో గల బురహాన్‌పురం సర్వే నెం. 20, 21 మరియు 22 మింజామలే ప్లాటు నెం.3/A లో AC Sheet Roof లో నిర్మాణము గావించిన ఇల్లు (నెంబరు ఎలాబ్‌కాని)సంబంధిత స్థల విస్తీర్ణము :571-00చ॥గ॥= 477-43,చ॥మీ॥ AC Sheet Roof నిర్మాణ వైశాల్యం:644-62 చ॥అ॥ **డాక్యుమెంట్ : 1262/2015,** మరియు అందు గల కరెంట్ ఫిట్టింగ్స్ మరియు ఫిక్చర్స్ యుక్తముగా గల స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు:**ప్లాటు నెం. 4/A, **పడమర:**ప్లాటు నెం.2/A, **ఉత్తరము :** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణము :** మనలో నెంబరు 2ఏ పార్టీ వారి వాటాకు రాబడిన ప్లాటు నెంబరు 3లో గల ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★కొమరవెల్లి కొండపోచమ్మ గుడి దగ్గరలో 150 Sq.yds. ప్లాట్ 6 లక్షలు మాత్రమే. 60 రోజులలో ఫుల్ అమౌంట్ పే చేసిన వారికి 5 గ్రామ్స్ గోల్డ్ & రిజిస్ట్రేషన్ ఫ్రీగా చేయబడును. ఫ్రీ సైట్ కాల్ మీ. 8919302962 / 7702925337.

NT-347052

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

సన్నబియ్యం అమ్ముకుంటే రేషన్‌కార్డు రద్దే..

- బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి
- యాసంగి వడ్ల కొనుగోళ్ల లక్ష్యాన్ని చేధించాం..
- 'నమస్తే తెలంగాణ'తో ఖమ్మం డీఎస్‌వో చందన్‌కుమార్

తల్లాడలో అధికారులు గుర్తించిన పీడీఎస్ బియ్యం (ఫైల్)

రేషన్‌బియ్యం అమ్మిన వారితోపాటు కొన్నవారిపైనా కేసులు నమోదు చేస్తామని డీఎస్‌వో చందన్‌కుమార్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డులపై ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నది. అయితే రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం ఉచితంగా తీసుకుని వాటిని అమ్ముకుంటున్నారనే సమాచారం మేరకు డీఎస్‌వో నేతృత్వంలో సివిల్ సప్లై అధికారులు గత మంగళవారం అర్ధరాత్రి తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో దాడి చేసి పౌరసరఫరాల శాఖకు చెందిన 15 క్వింటాళ్ల సన్నబియ్యాన్ని పట్టుకున్నారు. జిల్లావ్యాప్తంగా సన్నబియ్యం పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు డీఎస్‌వో తెలిపారు. నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీని ఉచితంగా చేపడుతున్నదని, ఆ బియ్యాన్ని అమ్ముకోకుండా ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మేరకు ఊరూరా బియ్యం కొనుగోలుదారులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సన్నబియ్యం పక్కదారి పట్టకుండా చెక్‌పోస్టులో నిఘా పెంచినట్లు తెలిపారు. బియ్యం అమ్ముకున్నట్లుయితే జిల్లా పౌరసరఫరాల శాఖకు సమాచారాన్ని అందజేయాలన్నారు. రేషన్ షాపుల ద్వారా జరిగే సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి జాప్యం జరగకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని డీఎస్‌వో చందన్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో రేషన్‌షాపుల ద్వారా 70శాతం సన్నబియ్యం పంపిణీ పూర్తయ్యిందని, ఈ నెలాఖరు వరకు అర్హులైన, రేషన్‌కార్డు కలిగిన ప్రతి కార్డుదారుడిని మూడునెలల రేషన్ బియ్యం తప్పకుండా అందజేస్తామన్నారు. మూడునెలల రేషన్‌బియ్యం పంపిణీ నేపథ్యంలో ఈ నెల 30వ తేదీ వరకు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి లబ్ధిదారు గుర్తించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో రేషన్‌షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఖమ్మంఅర్బన్, రఘునాథపాలెం, ఖమ్మంరూరల్, చింతకాని, కొణిజర్ల, వైరా మండలాల్లో విస్తృత తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌డీలర్లు సమయపాలన పాటిస్తూ లబ్ధిదారులకు ఈ నెలాఖరు వరకు సన్నబియ్యం పంపిణీ చేయాలన్నారు. అంతేకాక యాసంగి సీజన్‌కు సంబంధించి జిల్లాకు నిర్దేశించిన వడ్ల కొనుగోళ్ల లక్ష్యాన్ని చేధించినట్లు చందన్‌కుమార్ తెలిపారు.

సన్నబియ్యం పక్కదారి పట్టకుండా ఖమ్మం జిల్లా పౌరసరఫరా శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే సన్నబియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు. రేషన్‌షాపుల ద్వారా ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే సన్నబియ్యాన్ని అమ్ముకుంటే రేషన్‌కార్డులను రద్దు చేసి, కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌరసరఫరాల అధికారి(డీఎస్‌వో) చందన్‌కుమార్ హెచ్చరించారు. ఆదివారం ఆయన 'నమస్తే తెలంగాణ'తో ముచ్చటించారు.
- రఘునాథపాలెం, జూన్ 15

చందన్‌కుమార్, డీఎస్‌వో, ఖమ్మం

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

20 ఏళ్లకు కలుసుకున్న పూర్వ విద్యార్థులు

రఘునాథపాలెం, జూన్ 15 : మండల పరిధి వేపకుంట్ల గ్రామంలో 2005-06 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం గ్రామ శివారు మామిడితోటలో జరిగింది. 20ఏళ్ల తరువాత చిన్ననాటి స్నేహితులను కలిసుకొని ఆనాటి తీపి గుర్తులను నెమరేసుకున్నారు. నాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సురేశ్‌బాబు, కృష్ణ, నరేశ్, రామారావు, వినోద్, సైదులు, మహేశ్, రాజా, స్వాతి, విజయలక్ష్మి, విజయకుమారి, అలివేలు, రజిని, జ్యోతి, నాగలత పాల్గొన్నారు.

వైరా టౌన్ : పూర్వ విద్యార్థులు

వైరాటౌన్, జూన్ 15: వైరా శ్రీనికేతన్ పాఠశాలలో 2004-2005లో పదో తరగతి చదివిన విద్యార్థులందరూ ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకేచోట కలుసుకోవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యార్థులందరూ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కుదురుపాక సతీష్, గొల్లమందల బాబు, కళ్యాణ్, ఫణిందర్, ధరావత్ వెంకటేశ్వర్లు, స్వాతి, శైలజ, పుష్ప, సైదులు, సంపసాల రామకృష్ణ, అనంతరాములు, రాంబాబు, స్వప్న, ఉషారాణి, భవాని, సురేష్ పాల్గొన్నారు.

పది సంవత్సరాలుగా బోడేపూడి వైద్యశిబిరం సేవలు

వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

వైరాటౌన్, జూన్ 15: డాక్టర్లు, వాలంటీర్లు అంకిత భావంతో చేసిన కృషి వైరా బోడేపూడి వైద్యశిబిరం సేవలు ప్రజల విశ్వాసంతో విజయవంతంగా పది సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయని ప్రముఖ వైద్యులు చీకటి భారవి, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ప్రతి నెల మూడో ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగే వైద్యశిబిరంలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, బోడేపూడి కళానిలయం వైద్యులు చీకి భారవి, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. పది సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా వైద్యశిబిరం నిర్వహించి ప్రజల ఆదరణ పొందిందన్నారు. డాక్టర్ జట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు, చింతనిప్పు చలపతిరావు, మాజీ ఎంపీపీ బొంతు సమత, మాదినేని రజిని, పాసంగులపాటి చలపతిరావు, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌లో చరణ్‌జిత్‌కు సీటు

మధిర, జూన్ 15: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(టీ సెట్)లో 334వ ర్యాంకు సాధించి కరీంనగర్‌లోని సైనిక్ స్కూల్‌లో మధిరకు చెందిన చరణ్‌జిత్ సీటు సాధించాడు. రాష్ట్ర వ్యాప్తంగా టీసెట్‌లో 35 వేల మంది విద్యార్థులు పరీక్ష రాయగా 800 మంది విద్యార్థులు మెడికల్, ఫిజికల్ టెస్ట్‌లకు అర్హత సాధించారు. సైనిల్ స్కూల్‌లో సీటు సాధించిన చరణ్‌జిత్ 6 నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా చదవనున్నారు. చరణ్‌జిత్‌ను పలువురు అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

సత్తుపల్లి, జూన్ 15: మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం ఆర్ఐ జానిమియా సీజ్ చేశారు. సరైన పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పరిశీలించి స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వెంకటరామిరెడ్డికి సేంద్రియ ఉత్తమ రైతు పురస్కారం

ఎర్రుపాలెం, జూన్ 15: మండల పరిధిలోని మీనవోలు గ్రామానికి చెందిన కుడుముల వెంకటరామిరెడ్డికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎర్రుపాలెం ఆధ్వర్యంలో ఆదివారం సేంద్రియ ఉత్తమ రైతుగా గుర్తించి షీల్డ్, గిఫ్ట్, శాలువతో సన్మానించారు. ఆరోగ్యమైన దేశవాలీ విత్తనాలతో పంటలు పండిస్తున్న వెంకటరామిరెడ్డిని గౌరవించడం చాలా సంతోషంగా ఉందని ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ సిందూ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొప్పు పరమేశ్వరరావు, వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు అప్పారావు, క్లబ్ సభ్యులు రామకుమారి, సంధ్య, రైతులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోసం పాటుపడతాం..

ఒకటి రెండు రోజుల్లో రైతన్నల ఖాతాల్లోకి భరోసా సాయం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచిలో ఎరువాకలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

కూసుమంచి, జూన్ 15: రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచిలోని లోక్యాతండా రోడ్డులో కందుల వెంకన్న వ్యవసాయ భూమిలో ఆదివారం ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించారు. నేలతల్లికి పూజలు చేసిన మంత్రి అరక పట్టి కూలీలతో కలిసి పత్తి విత్తనాలు పెట్టారు. అనంతరం మాట్లాడుతూ.. వారం రోజుల్లో రైతు ఖాతాలో రైతుభరోసా సాయం డబ్బులు జమవుతాయన్నారు.

తిరుమలాయపాలెంలో మంత్రి పొంగులేటి పర్యటన

తిరుమలాయపాలెం, జూన్ 15: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం మంత్రి పొంగులేటి పర్యటించారు. బచ్చోడులో జరిగిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్నారు. అనంతరం రాజారం, సోలీపురం, కాకరవాయిలో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

పొంగులేటిని కలిసిన ప్రెస్‌క్లబ్ సభ్యులు

నూతనంగా ఏర్పడిన తిరుమలాయపాలెం ప్రెస్‌క్లబ్ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ నెల 20న మండలంలోని కేశ్వాపురం క్రాస్ రోడ్డు వద్ద గల అనూష గార్డెన్స్‌లో పరిచయ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నెలాఖరులోగా నోటిఫికేషన్

కూసుమంచి, జూన్ 15: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఈ నెల ఆఖరులోపు నోటిఫికేషన్ వస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అందుకని ప్రతి కార్యకర్తా సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఖమ్మం జిల్లా కూసుమంచిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కష్టపడే వారికి తప్పకుండా అవకాశాలు వస్తాయన్నారు. అయితే.. అనేక పదవులు, అనేక ఎన్నికలు ఉన్నప్పటికీ అందరికి ఒకేసారి అవకాశాలు రావని కాన్నారు. కాబట్టి ఆయా ఎన్నికల్లో అవకాశం వచ్చిన వారి గెలుపు కోసం మిగతా నాయకులు సూచించారు. ముఖ్య నాయకులు మార్కెట్ చైర్మన్‌లు బైరి హరినాథ్‌బాబు, వెన్నెపూసల సీతారాములు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

వైరాటౌన్, జూన్ 15: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చదువుకుంటున్న యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రామారావు హెచ్చరించారు. వైరా పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువతకు అవగాహన కల్పించారు. గంజాయి, మద్యం తాగి చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజాభివృద్ధికి పాటుపడాలని కోరారు.

ఇరాన్‌పై దాడులను ఖండించండి

ఖమ్మం కమాన్‌బజార్, జూన్ 15 : ఇరాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని రామనర్సయ్య భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాడులను ఖండిస్తూ ఈ నెల 19వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాకేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సీనియర్ నాయకుడు గోకినపల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అచ్చయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

6 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

సత్తుపల్లి, జూన్ 15: నిరుపేదలకు అందాల్సిన సన్నబియ్యం అక్రమంగా తరలుతుంటే విశ్వసనీయ సమాచారం మేరకు ఆర్ఐ జానిమియా ఆదివారం పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ద్వారకాపురికాలనీ రోడ్డు నెంబర్-2, 7 రోడ్డుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన కొడాలి రమేష్ ఆటోలో రెండు క్వింటాళ్లు, 7 నెంబర్ రోడ్డులో గజ్జల చంద్రకళ ఇంట్లో నాలుగు క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని ఆర్ఐ స్వాధీనం చేసుకొని 6ఏ కేసు నమోదు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల వితరణ